# బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్


- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు అభ్యర్థులు కరువు
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా .
- కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన విస్తృతస్థాయి సమావేశం



**పరకాల, జూలై 18,(ప్రజా జ్యోతి)**
బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.

మిగతా 7లో...

ప్రజాజ్యోతి



ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

వరంగల్

శనివారం 19-07-2025 పేజీలు : 8



# ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు షురూ

వరంగల్: ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ జిల్లాలోమొదలైంది. ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులు లేక, విద్యార్థులు ఉన్న చో ట ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ విద్య మిథ్యలా మారింది. దీం తో ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ఉపాధ్యాయుల ఖాళీలు, పాఠశాలల వారీగా సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తోంది. ఇందులో భాగంగా ఉపాధ్యాయుల తా త్కాలిక సర్దుబాటు ప్రక్రియను జిల్లా విద్యాశాఖ ప్రారంభించింది. జిల్లాలో తొలుత ఉన్నత పాఠశాలలు, అనంతరం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించా రు. అయితే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సర్దుబాటు డీఈవో కార్యాలయం పరిధిలో కొనసాగుతుంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సర్దుబాటు జాబితాను ఆయా మండలాల ఎంఈవోలు సిద్ధం చేయాల్సి ఉంటుంది.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



3

# జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా కోట రాజబాపు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 18 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కోట రాజబాపును నియమిస్తూ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో సీనియర్ నాయకులు కోట రాజబాపు ఈ ప్రాంతంలో అత్యంత సన్నిహితులుగా పార్టీలో విధేయులుగా వారి నాన్న నుండి తనయుడు వరకు పార్టీలో నమ్మకంగా ఉన్న కోట రాజబాబుకు గ్రంథాలయ చైర్మన్ నియమించిన పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో మునుపెన్నడు లేని విధంగా పార్టీలో కష్టపడ్డ వారికే పెద్ద స్థానం కల్పిస్తూ కష్టపడ్డ కార్యకర్తలకు భరోసాగా ఈ నియామకం జరిగిందని పార్టీలో పలువురు చర్చించుకుంటున్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పడమే కాకుండా బీసీకి గ్రంథాలయ చైర్మన్ ఇవ్వడం పట్ల బీసీ సంఘాలు సైతం కోట రాజబాపును అభినందించడం అదే కాకుండా అధికార పార్టీ చెప్పిన విధంగా బీసీలకు పెద్దపీట ఇవ్వడం అంటే ఇదే నిదర్శనంగా చెప్పుకోవచ్చని తన నియమం పట్ల దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా కృతజ్ఞతతో సేవ చేస్తానని కోట రాజబాపు మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం




**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 18:** కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాచిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణం లో శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ అధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబురాల వేదికను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు.మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లు తో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంగంలో సభ్యులుగా ఉన్న మహిళ మరణిస్తే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా సంఘం లో సభ్యులుగా చేర్పిస్తున్నామని, అలాగే తల్లిదండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను సంగంలో చేర్చుతున్నామని తెలిపారు. అమ్మ చేతి వంటకు కేరాఫ్ అడ్రస్ ఇందిర మహిళా శక్తి అని, అందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు.గోదాంలు, మిల్లులు, పెట్రోల్ బంకులు, కోళ్ల ఫామ్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులు ఇలా అనేక రకాల వ్యాపార సదుపాయాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రుణాలు ఇచ్చామని, క్రమశిక్షణతో తిరిగి చెల్లింపు చేశారని అలాంటి సంఘాల కు వడ్డీ మాఫీ చేసి తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన జరగాలని, మహిళలు సంతోషంగా ఉండాలని, మహిళ సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం క్షేమంగా ఉంటుందని, పిల్లలను బాగా చదివించాలని వివరించారు. నియోజకవర్గంలో 6 బస్సులు ఆర్టీసీకి మహిళా సంఘాల ద్వారా ఇచ్చామని ప్రతి నెలా ఒక్కో బస్సుకు 70 వేల రూపాయలు ఆర్టీసీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. సంగంలో సభ్యురాలు ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహిళలు మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్తువుల వ్యాపారాలు చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. మహిళా సంఘాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరుమహిళా సంఘలాలలో సభ్యులుగా చేరాలని సూచించారు. శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మండలానికి ఒకటి చొప్పున బస్సు ఇస్తున్నామని అన్నారు. నైనిపాక లో 4 ఎకరాలలో సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని, విద్యుత్తు ప్రభుత్వమే కొనుగోలు చేసి సంఘాలను నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళా సంఘాల పేరున మూడు సోలార్ విద్యుత్ ప్లాంటులు కూడా ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మహిళ సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు ఆరోగ్య శ్రీని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. మిగులు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసినా, చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 6700 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెల్లించామని, అలాగే నిమ్స్ లో అంచనాలు వేయించి ఆరోగ్య శ్రీ కవరు కానీ 1100 మందికి ఉచిత వైద్య సేవలు అందించామని తెలిపారు. చదువుకున్న విద్యావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ధనవంతులు తినే బియ్యమే పేదలు తినాలన్న సంకల్పంతో సంవత్సరానికి 4 వేల కోట్ల రూపాయలు భారం పడుతున్నా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. సన్న దాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. ఆనాడు వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తునిచ్చారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదకల ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఇప్పటి వరకు గృహజ్యోతి ఉచిత విద్యుత్తుకు 280 కోట్లు చెల్లించామని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో గాంధీనగర్ వద్ద ఇంటిగ్రేటెడ్. మోడల్ రెసిడెన్షియల్. పాఠశాల నిర్మాణము చేపట్టనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు సందర్భంగా 6 గురు వ్యక్తులు, 1190 జీవాలు మరణించాయని, 124 చెరువులు తెగిపోయాయని ఆనాడు ముఖ్యమంత్రి పరామర్శించలేదని, తమ ప్రభుత్వం ఏర్పాటు తదుపరిమరణించిన వ్యక్తులకు, జీవాలకు పరిహారం, అలాగే తెగిన చెరువులకు 30.70 కోట్లతో మరమ్మతులు చేసి పంట పొలాలకు సాగు నీరు అందించామని తెలిపారు. జిల్లాలో ఇసుక దందాకు చెక్ పెట్టామని,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన పనులు, విద్యార్థుల కు యూనిఫామ్స్ కుట్టు పనులు, 6 ఇందిరా మహిళా శక్తి క్యాంటీలు, మొబైల్ చేపల విక్రయ వాహనం, చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ వంటి మహిళా సాధికారతకు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు మహిళలకు పథకాలు వర్తింపచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డిఓ రవి,మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మనితేజ కుటుంబానికి మూడు లక్షల 75 వేల ఆర్థిక సహాయం



**శాయంపేట జూలై 18 ప్రజా జ్యోతి :** మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బత్తిని మని తేజ ఇటీవల కర్ణపురం మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో ఇంటర్ చదువుతూ గుండెపోటుతో మరణించాడు, దీంతో స్కూల్ మేనేజ్మెంట్ తరఫున మూడు లక్షల 75 వేల రూపాయలను శుక్రవారం మనితేజ తల్లిదండ్రులకు హాస్టల్ ప్రిన్సిపాల్ వేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు కూరాకుల రాజు, మోరే రాజయ్య, వైద్యుల ఆదిరెడ్డి, వెలమంచ జయపాల్ రెడ్డి ఇంద్రారెడ్డి శ్రీనివాస్ చిరంజీవి శ్రీను కుమారస్వామి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఐఐటి వారణాసిలో సీటు సాధించిన గిద్దె సుష్మితను ఘనంగా సన్మానించి ఆర్థిక సహాయం అందించిన

### కత్తి సోమయ్య, కత్తి రవీందర్



**రాయపర్తి జూలై 18 ప్రజా జ్యోతి:** మండలంలో పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గిద్దె మహిపాల్ రేణుక దంపతుల కుమార్తె సుస్మిత ఐఐటి వారణాసిలో సీటు సంపాదించిన సందర్భంగా ఆమెను శుక్రవారం గ్రామస్తులు కత్తి సోమయ్య ,కత్తి రవీందర్లు నిరుపేద అయిన బాలిక ఐఐటీలో సీటు సంపాదించడంతో ఆమెను 5000 రూపాయలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని పై చదువులకు వెళ్లి కిష్టాపురం గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామస్తులు కత్తి సోమయ్య కత్తి రవీందర్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి కిందిస్థాయిలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు నరసింహ చార్యులు, తోట సోమనర్సయ్య విష్ణుమూర్తి, కున్సోత్ సర్జన్, సంకినేని నవీన్, గిద్దె యాకయ్య చేవన బోయిన సమ్మయ్య, గిద్దె సాయిలు, గౌరారపు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి గత విమర్శలు చేస్తే ఖాబర్దార్

### బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మహ్మద్ అక్రమ్



**టేకుమట్ల జూలై 18 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు మాట్లాడిన మాటలను కండిస్తున్నాం. బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మహ్మద్ అక్రమ్.మా నాయకుని గురించి మీ స్థాయి కి మించి మాట్లాడడం మీ అవివేకానికి నిదర్శనం.నీతిగా నిజాయితీ గా చట్ట బద్ధంగా మొదటి నుండి వ్యాపారాలు చేస్తూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న గండ్రవెంకటరమణారెడ్డి గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. నియోజక వర్గ ప్రజలందరినీ తన కుటుంబ సభ్యులు గా భావించి సొంత డబ్బులు కూడా నియోజకవర్గ ప్రజల కోసం ఖర్చు పెట్టె మంచి మనసున్న నాయకుడు రమణారెడ్డి,తనకోసం తన కుటుంబం కోసం నియోజక వర్గంలో ఉన్న బడా బాబులను, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ పబ్బం గడుపుతున్నది మీ నాయకుడు.ఇంకోసారి మా నాయకుల గురించి మాట్లాడితే బీఆర్ఎస్ పార్టీ నుంచి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు .కావాలని మమ్మల్ని రెచ్చగొడితే మీ అవినీతి నాయకుల భరతం పడతాం ఖాబార్దార్.భూపాలప ల్లి నియోజకవర్గంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది,గండ్ర వెంకటరమణారెడ్డి,బిఆర్ఎస్ ప్రభుత్వం.మండల పార్టీ అధ్యక్ష పదవి అధిష్టానం నిర్ణయం మేరకే ఉంటుందన్నారు.ఇసుక మాఫియా లో పుష్ప 3 గా పేపర్ లో వచ్చింది,మీ కాంగ్రెస్ పార్టీ నాయకునికా,లేక మా బిఆర్ఎస్ పార్టీ నాయకుని గురించ మీకే అర్థం కావాలి.మీ పద్ధతి మార్చుకోకపోతే రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలే బుద్ది చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు నానావేని కుమార్, బోండ్ల ప్రభాకర్, చేలకాని రాకేష్, గొల్లపల్లి జగదీష్ గౌడ్,ఇచ్చంతుల రాజుకుమార్,బందెల శ్రావణ్,మచ్చ శ్రీకాంత్, జెట్టి రఘు,దాసరి నాగరాజ్,సొల్లేటి నరేష్,యాల్లా శివ, యాల్లా కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**వరంగల్ తూర్పు జూలై 18 ప్రజాజ్యోతి :** రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 100 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 2.41 కోట్ల వడ్డీలేని రుణాలు, 98 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.12.46 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు, 2690 లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా దేవాలయాలకు భక్తులు రావడం వల్ల దేవాదాయ శాఖకు రూ.176 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని మంచి ఆశయంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపులు నిర్వహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలు ఏర్పాటు ప్రభుత్వం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ధి కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలనే సదుద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహైదరాబాద్ లోని శిల్పారామం లో వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని తెలంగాణ మహిళలకు అప్పగించి మహిళా శక్తి బజారును ఏర్పాటు చేయించినట్లు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి సొంతం అయ్యేలా కట్టిస్తున్నామని, ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఒక్కొక్క ఇందిరా మహిళా శక్తిభవనాన్ని ఐదు కోట్ల రూపాయలతో ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్ళుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన విద్య అందించడంతోపాటు విద్యార్థులకు గతంలో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు కూడా ప్రభుత్వం చెల్లిస్తూ పాఠశాల ప్రారంభమైన రోజే విద్యార్థులకు యూనిఫాములు టెక్స్ట్ నోట్బుక్కులు అందించడం జరిగిందన్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూబల్దియా పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి మహిళలను శిక్షణ ఇప్పించి వారికి టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. బల్దియా ఆధ్వర్యంలో శిక్షణ పొంది ధూప నైవేద్యం అగర్బత్తుల తయారీ ద్వారా, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం 17 రకాల వ్యాపారాలను గుర్తించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇటుకల సప్లై చేసే కాంట్రాక్టులను కూడా పొదుపు సంఘ మహిళలకు కట్టబెడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో కార్యచరణలు అమలు చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి కోసం ఆర్టీసీ అద్దె బస్సులు కుట్టుమిషన్లు, పెట్రోల్ పంపులు ఎంటర్ప్రైజెస్, పాడి గేదెలు పెరటి కోళ్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్లు సంచార చేపల వ్యాపార కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల స్థాపన వంటి అనేక సేవలను జిల్లాలో మహిళా సంఘాల ద్వారా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు విద్యార్థులచే ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళ సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాల చేనేత ఉత్పత్తులు, తినుబండారాలు తదితర స్టాల్స్ లను మంత్రి, మేయర్, కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఏసిపి శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిఎస్ ఓ కిష్టయ్య, ఆదనవు కమిషనర్ జోనా, కార్పొరేటర్లు మహమ్మద్ ఫురా?న్ కావేటి కవిత పల్లం పద్మ గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ పోశాల పద్మ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమేష్, సంభందిత శాఖల అధికారులు, మెప్మా రజిత, టీఎం సి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- మెడికల్ ఆఫీసర్ డా. తాళ్లపల్లి సంజయ్**

**వరంగల్ సిటీ, జూలై 18 (ప్రజాజ్యోతి):** నగరంలోని పెద్దమగడ్డలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఏ ఎన్ సి క్లినిక్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో వివిధ ప్రాంతాలకు చెందిన గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తాళ్లపల్లి అంజయ్య సంజయ్ గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. అనంతరం వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని పరీక్షించి అదనపు అవసరము నిమిత్తము పరీక్షల కోసం మరియు స్కానింగ్ కోసం హన్మకొండలో గల మిషన్ హాస్పిటల్ కు 102 వాహనం సహాయముతో పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, గర్భిణీలు మరియు దవాఖానా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ముల్కనూర్ ఎస్ ఆర్ కె పాఠశాలలో సంప్రదాయ బోనాల వేడుకలు

**భీమదేవరపల్లి ,జూలై 18 (ప్రజా జ్యోతి):** మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ఎస్ ఆర్ కె పాఠశాలలో బోనాల పండుగను పురస్కరించుకుని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాలుపంచుకొని బోనాలు ఎత్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ పాటలకు నాట్యాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ ఉత్సాహంతో నిండిపోయింది. విద్యార్థుల ప్రతిభను మెచ్చిన పాఠశాల ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో తెలంగాణ తల్లి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి. మన సంస్కృతి, సంప్రదాయాలను తరాల తరబడి అందించేందుకు ఇది మంచి వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ బృందం కవిత, సంధ్యారాణి, ప్రవళిక, రుచిత, సైనిక, అశ్విని, జ్యోతి, రామకృష్ణ,అపర్ణ, సోనియా సమిష్టిగా నిర్వహించారు.




## కాలేజ్ విద్యార్థులతో బిఆర్ఎస్వి కమిటీ ఎన్నిక

**శాయంపేట జూలై 18 ప్రజా జ్యోతి:** ఈనెల 21న హైదరాబాద్ లో జరగబోయే బిఆర్ఎస్వి శిక్షణ తరగతుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భోగి అభిలాష్ ప్రధాన కార్యదర్శిగా బండారి సిద్దు గౌరవాధ్యక్షులుగా పెద్దిరెడ్డి సాయిరాం రెడ్డి ఉపాధ్యక్షులుగా గడ్డి ఓమేష్ కార్యదర్శిగా రాయిశెట్టి శివకుమార్ మహిళా అధ్యక్షురాలిగా ఎండి సానియా ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే సానియా ఉపాధ్యక్షులుగా దార హారిక కార్యవర్గ సభ్యులుగా మార్త నాగచరన్ చల్ల సిద్దార్థ్ లోకల బోయిన భరత్ బూర వరుణ్ గడ్డబోయిన మహేందర్ బాసాని విగ్నేష్ దిండిగాల సాయిచరణ్ తాటికొండ సోమిత్ చింతం అక్షయ డి అర్చన ఎస్ నిఖిల ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ముల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియమించి విద్య పాలన కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కూతాటి రమేష్ బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి బిఆర్ఎస్వి మండల నాయకులు కోలా లక్ష్మణ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సహకార సంఘం ఎన్నికల నిర్వహించాలి



**శాయంపేట జూలై 18 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కార్మికులకు న్యాయం జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 7 సంవత్సరాలుగా ఇన్చార్జిల పాలనలో చేనేత సహకార సంఘాలు నడవడం జరుగుతుందని గత ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు పెట్టిన పాపాన పోలేదని వాపోయారు. ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి చేనేత సంఘాల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు.

## స్వతంత్ర సమరయోధుడు పిట్టల రాములు మృతి

**ఘన నివాళులు అర్పించిన టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్. స్థానిక నేతలు**

**ఎల్కతుర్తి జూలై 18 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు పిట్టల రాములు కన్ను మూశారు ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ పితృమూర్తి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ఈ సందర్భంగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు స్థానిక నేతలు



కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు

**-వరంగల్ తూర్పు 18 జూలై ప్రజాజ్యోతి**

**-రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 13 మండలాలలో ఇప్పటివరకు మొత్తం 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. చెన్నారావు పేట మండలంలో 350 , మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేయగా, 1557 మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసినట్లు, అదేవిధంగా దుగ్గొండి మండలంలో 482 కార్డులు జారీ, 1158 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు, , గీసుకొండ మండలంలో 294 కార్డులు జారీ, 1382 సభ్యుల పేర్లు నమోదు, ఖానాపూర్ మండలంలో 72 కార్డులు జారీ, 1078 మంది పేర్లు నమోదు, ఖిలా వరంగల్ లో 1197 రేషన్ కార్డులు జారీ, 3898 పేర్లు నమోదు, నల్లబెల్లి మండలంలో 79 రేషన్ కార్డులు జారీ, 1162 కార్డుల్లో పేర్లు నమోదు, నర్సంపేటలో 281 కార్డులు జారీ, 2071 పేర్లు నమోదు, నెక్కొండ మండలంలో 800 రేషన్ కార్డులు జారీ, 3183 కార్డులలో పేర్లు నమోదు, పర్వతగిరి మండలంలో 323 కార్డులు జారీ, 1853 కార్డులలో పేర్లు నమోదు, రాయపర్తి మండలంలో 551 కార్డులు జారీ, 2213 పేర్లు నమోదు, సంగె%శీ% మండలంలో 460 కార్డులు జారీ, 1594 కార్డుల్లో పేర్లు నమోదు, వరంగల్ మండలంలో 1662 కార్డులు జారీ, 3988 కార్డుల్లో పేర్లు నమోదు, వర్ధన్నపేట మండలంలో 264 నూతన రేషన్ కార్డులు మంజూరు, 1629 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి మొత్తం 33 వేల 581 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు.ప్రజాపాలన గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తును ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయబడినదని, వీటిలో అర్హత గల వారిని మంజూరు చేయడం జరుగుతున్నదని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బీరప్ప గుడికి విరాళం అందజేసిన గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల గణపురం, జులై, 18 (ప్రజాజ్యోతి/:-** మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు లింగాల గణపురం మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వంశీధర్ రెడ్డిని హైదరాబాదు లో నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో నిర్మిస్తున్న కురుమల ఆరాధ్య దైవం బీరప్ప దేవాలయానికి విరాళం అందజేయాలని కోరగా వెంటనే తమ వంతుగా 51,116 రూపాయలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామంలో ఏవిధంగాఅందుతున్నాయి అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రం బాలరాజు,కడకంచి ఆంజనేయులు,గొరిగే మల్లయ్య, మోటె వీరాస్వామి , కడకంచి మల్లేష్ ,గొరిగే గట్టు మల్లయ్య, గొరిగే బాలయ్య , కడకంచి మల్లేష్, గొరిగే శ్రీను, కడకంచి రానా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్






**ఎల్కతుర్తి జూలై 18 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శుక్రవారం రోజున ఎస్సీ కాలనీలోని సిసి రోడ్డుకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నేతలు అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు అనంతరం ఎల్కతుర్తి సాయి గార్డెన్స్ నందు నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, స్టీల్ బ్యాంక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్డిఓ పిడి మేన శ్రీను, రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, స్థానిక తహసిల్దార్ ప్రసాద్ రావు,ఇతర సంబంధిత అధికారులు టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సంతాజి, సీనియర్ నాయకులు బొల్లెపోగు డాక్టర్ రమేష్ బాబు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు,శనిగరపు వెంకటేష్, శనిగరపు స్వరూప, గౌడిశాల రాజయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, పాక రమేష్, అంబాల స్వామి ,డాక్టర్ మధుకర్ గౌడ్. యూత్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి), హింగే శ్రీకాంత్. మండ సుమన్ గౌడ్. వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

**మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ**



**పరకాల, జూలై 18,(ప్రజా జ్యోతి):** పరకాల మండలం వెల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పరకాల ఎంఈఓ రమాదేవి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ విజయ భాస్కర్, పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించినప్పుడే వనమహోత్సవం పూర్తిస్థాయిలో విజయవంతమైనట్లు పేర్కొన్నారు. మొక్కల వల్ల కాలుష్యాన్ని నివారించడంతో పాటు, సకాలంలో వర్షాలు వచ్చి దేశం సుభిక్షంగా ఉండడానికి ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొల్లం నవీన్ ,ఎస్ బాబు ,అజ్మీరా రాజారాం , జయ, అనిత, అల్లం అనూష ,తోట శ్యాంప్రసాద్ , ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మహేందర్ సింగ్ ,రవి ,రానా,అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేసిన గుండు చందన పూర్ణచందర్

**వరంగల్ సిటీ, జులై 18(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ కు సంబంధించిన బూర నవ్యకు నూతన రేషన్ కార్డును మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా అందించడం జరిగి%శీ%దని కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ తెలిపారు. శుక్రవారం రోజున ఎల్బీనగర్ లోని ఏవన్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన ఇందిరా మహిళ శక్తి సంబరాలు మరియు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాల వారికి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ ప్రారంభించారని అన్నారు. అందులో భాగంగా 42వ డివిజన్ కు సంబంధించిన బూర



నవ్యకు రేషన్ కార్డును అందించినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. 42వ డివిజన్లోని అర్హులైన పేద కుటుంబాల వారికి రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని వాటిని త్వరలోనే వారందరికీ అందించడం జరుగుతుందని గుండు చందన పూర్ణచందర్ తెలిపారు.

## పరిమితికి మించి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**- ఎస్సై కొప్పుల తిరుపతిరావు**

**వెంకటాపురం జులై 18 (ప్రజాజ్యోతి) :** పరిమితికి మించి లారీల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని వీరభద్రవరం వే బ్రిడ్జి వద్ద ప్రొబిషనరీ ఎస్సై సాయి కృష్ణ,సివిల్,సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి ఇసుక లారీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పరిమితికి మించి అధిక లోడుతో వెళుతున్న రెండు ఇసుక లారీలను గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ఇసుక లారీలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని,పరిమితికి మించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




## పార్థు వైద్యశాలపై దాడులు: లింగ నిర్ధారణ పరీక్షల అక్రమాలపై ఉక్కుపాదం

**నెక్కొండ జులై 18 (ప్రజాశక్తి):** నెక్కొండలోని పార్థు వైద్యశాలలో ఓ మహిళ లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకుందన్న ఫిర్యాదుతో అధికారులు కదిలారు. ఈ కేసుపై ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఫిర్యాదు మేరకు ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అనంతరం నెక్కొండ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయబడి, ఇక్కడ తిరిగి నమోదు చేశారు.ఈ కేసు దర్యాప్తులో భాగంగా వరంగల్ సహాయ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జె. ప్రకాష్, ఎం.సి.హెచ్. కార్యక్రమ అధికారిణి డా. ఎం. అర్చన, నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డా. రహేలా తన్వీర్ పార్థు వైద్యశాలను తనిఖీ చేశారు.

నర్సంపేట సహాయ పోలీస్ కమీషనర్ పి. రవీందర్ రెడ్డి ఆ వైద్యశాలను పరిశీలించారు.

ఈ కేసులో నేరస్థులను త్వరలోనే అరెస్టు చేసి కారాగారానికి పంపనున్నట్లు నెక్కొండ పోలీస్ స్టేషన్ ఉప తనిఖీదారు ఎం. మహేందర్ తెలిపారు.

అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టడంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి..

**మొక్కలు నాటిన మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ**

**పరకాల, జులై 18,(ప్రజా జ్యోతి):** పరకాల మండలం వెల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పరకాల ఎంఈఓ రమాదేవి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ విజయ భాస్కర్, పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించినప్పుడే వనమహోత్సవం పూర్తిస్థాయిలో విజయవంతమైనట్లు



పేర్కొన్నారు. మొక్కల వల్ల కాలుష్యాన్ని నివారించడంతో పాటు, సకాలంలో వర్షాలు వచ్చి దేశం సుభిక్షంగా ఉండడానికి ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొల్లం నవీన్ ,ఎస్ బాబు ,అజ్మీరా రాజారాం , జయ, అనిత, అల్లం అనూష ,తోట శ్యాంప్రసాద్ , ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మహేందర్ సింగ్ ,రవి ,రానా,అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాం దొంగ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయాలి

**తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం**

**డాక్టర్ మేడారం సుధాకర్**

**డాక్టర్ తాళ్లపల్లి నరేష్ గౌడ్**




**పాలకుర్తి జులై 18 / ప్రజా జ్యోతి /** బీసీ నాయకుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడిని తెలంగాణ రాష్ట్ర బీసీలపై కెసిఆర్ కుమార్త లిక్కర్ స్కామ్ దొంగ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను, జాగృతి గుండాలపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తాళ్లపెల్లి నరేష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ లో బిసి గ్రాడిట్స్ ఫోరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ ఉద్యమ గొంతుక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి జరిగి వారం రోజులు కావస్తున్న లిక్కర్ స్కాం దొంగ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,జాగృతి గుండాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ లో కల్వకుంట్ల కవిత అనుచరులు తెలంగాణ జాగృతి గుండాలు 50 మంది దాడులకు పాల్పడుతూ, మల్లన్న ను గాయపరుస్తూ, హత్యాయత్నం చేశారని పోలీసులు ఫిర్యాదులు చేసిన కల్వకుంట్ల కవిత పై కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా మహిళ కల్వకుంట్ల కవిత మద్యం కేసులో అరెస్ట్ తో తెలంగాణ మహిళలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు.బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడాన్ని ఓర్చుకోలేక ఇలాంటి దాడులకు తెగబడడం బీసీ సమాజం క్షమించదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం కేయూ నాయకులు ఎండి మహబూబ్ పాషా, అభిరామ్ రమేష్, దండు రమేష్ చంద్ర, మధు, సాయి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కోట రాజబాపు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జులై 18 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కోట రాజబాపును నియమిస్తూ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు.మహాదేవపూర్ మండల కేంద్రంలో సీనియర్ నాయకులు కోట రాజబాపు ఈ ప్రాంతంలో అత్యంత సన్నిహితులుగా పార్టీలో విధేయులుగా వారి నాన్న నుండి తనయుడు వరకు పార్టీలో నమ్మకంగా ఉన్న కోట రాజబాబుకు గ్రంథాలయ చైర్మన్ నియమించిన పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.జిల్లాలో మునుపెన్నడు లేని విధంగా పార్టీలో కష్టపడ్డ వారికే పెద్ద స్థానం కల్పిస్తూ కష్టపడ్డ కార్యకర్తలకు భరోసాగా ఈ నియామకం జరిగిందని పార్టీలో పలువురు చర్చించుకుంటున్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పడమే కాకుండా బీసీకి గ్రంథాలయ చైర్మన్ ఇవ్వడం పట్ల బీసీ సంఘాలు సైతం కోట రాజబాపును అభినందించడం అదే కాకుండా అధికార పార్టీ చెప్పిన విధంగా బీసీలకు పెద్దపీట ఇవ్వడం అంటే ఇదే నిదర్శనంగా చెప్పుకోవచ్చని తన నియమం పట్ల దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా కృతజ్ఞతతో సేవ చేస్తానని కోట రాజబాపు మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు అభ్యర్థులు కరువు
- పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా .
- కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన విస్తృతస్థాయి సమావేశం





**పరకాల, జూలై 18,(ప్రజా జ్యోతి)**
బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో పరకాల, నడికూడ మండలాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్యకర్తల అనుభవాలను మాజీ ఎమ్మెల్యేతో పంచుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్యాయం చేసి మోసం చేసిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రూ.500 బోనస్ ఇవ్వలె,రైతు భీమా ఎగవేత,రైతుబంధు ఎగ్గొట్టి రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర కేటాయించకపోవడమే కాకుండా ధాన్యం కొనుగోలు సకాలంలో చేయలేదని విమర్శించారు. ఆరుగాలం కష్టంచేసే రైతన్నలకు ఎరువుల కోసం ఉదయం నుండి పడిగాపులు కాస్తూ రైతులు అవస్థలు పడుతున్నారు. చెప్పులను క్యూ లైన్లో పెట్టి రైతులు, మహిళా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పొలం పనులు వదులుకొని రోజంతా తిప్పలు పడితే, రెండు యూరియా బస్తాలే ఇస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎరువులు ఎందుకివ్వరని రైతులు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. అన్నం పెట్టె రైతన్నలపై అక్రమ కేసులు పెట్టింది ఈ ప్రభుత్వం కనీసం వ్యసాయానికి ఎరువులు అందివ్వని ఈ చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలన్నారు.50 సార్లు ఢిల్లీ వెళ్లి 50 బస్తాల యూరియా తీసుకురాలేని ముఖ్యమంత్రి ఎరువుల సరఫరాలో విఫలమైందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటలకు తావులేదు.రైతులకు కావాల్సిన ఎరువులను ముందస్తు ప్రణాళికతో అందుబాటులో ఉంచిన ఘనత కేసీఆర్ ది అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం పెట్టుకొని తెలంగాణ నీటి బొట్టు ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నారు. మన నీళ్ళ కోసం మరో ఉద్యమం- ప్రజా పోరాటానికి తెలంగాణ సన్నద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది.బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లను పెంచి ఇస్తామని ఎన్నికల్లో గప్పాలు కొట్టిన రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచుడు ఏమోగానీ ఉన్న పెన్షన్లే రెండు నెలలు ఎగ్గొట్టిండు ప్రజలను మోసం చేసిండు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టర్ల సమక్షంలో అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకంలో 3000 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇండ్ల నిర్మాణం కూడా లబ్ధిదారులు ప్రారంభించారు. బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వారి అనుచరులకు, కార్యకర్తలకు ఇండ్లు ఇవ్వాలనే నెపంతో గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వపోకా అవి రద్దు చేసింది. గృహలక్ష్మి లబ్దిదారులందరు కోర్టును ఆశ్రయించగా కోర్టు వారికి మద్దతుగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చివాట్లు పెట్టింది. వెంటనే గృహలక్ష్మి పథకంలో ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారికి బిల్లులు చెల్లించాలని కోర్టు ప్రభత్వాన్ని ఆదేశించింది.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గ ప్రజల మద్దతుతో దేశానికే తలమానికంగా నిలిచేలా కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుచేయడం జరిగింది. వస్త్ర పరిశ్రమ ఏర్పాటుకు సంహరించి భూములు ఇచ్చిన రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం అక్కున చేర్చుకుంది.ఎకరాకు మంచి ధర ఇచ్చి, వంద గజాల ప్లాట్ ఇవ్వడం జరిగింది. సుమారు 1000 కోట్లతో వస్త్ర పరిశ్రమలో అభివృద్ధి పనులు చేశాము.ఆ వస్త్ర పరిశ్రమలో బిఆర్ఎస్ హయాంలో నెలకొన్న కంపెనీలు తప్ప ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చేసిందేమి లేకపోగా..పలు కంపెనీలు ఒప్పందాలు రద్దు చేసుకొని వెళ్లిపోయాయి.సీఎం రేవంత్ రెడ్డి పాలనలో గురుకులాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. విద్యార్థులకు కనీసం మంచి భోజనం, కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారు.ఫుడ్ పాయిజనింగ్ తో కొంతమంది, గురుకులాల్లో నెలకొన్న వివిధ సమస్యలతో ఆత్మహత్యలు చేసుకొని మృతిచెందిన ఘటనలు చాలా ఉన్నాయి. గురుకులాల్లో ఇంత జరిగిన కనీసం సీఎం రేవంత్ రెడ్డి స్పందించక పోవడం విచారకరం.పల్లెలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని,రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పల్లెప్రగతి కార్యక్రమం కేసీఆర్ చేపట్టారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, నూతన గ్రామపంచాయతి భవనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్మాణాలు, జిపిలకు ట్రాక్టర్లు, ట్రాలీలో, ట్యా%శీ%కర్లు, నర్సరీలు, పల్లెప్రకృతివనాలు ఏర్పాటు, గ్రామానికి అనుసంధానంగా ఉండే రోడ్లు,అంతర్గత రోడ్ల నిర్మాణం చేసి కనీవినీ ఎరగని రీతిలో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ది. నేడు కాంగ్రెస్ హయాంలో కనీస పారిశుధ్య పనులు చేయించేవారు లేరు,జిపి సిబ్బందికి జీతాలు లేవు, ట్రాక్టర్లకు పోయడానికి డీజిల్ లేదు. పల్లె ప్రకృతివనాలను, వైకుంఠధామాలను శుభ్రం చేసేవారు లేరు. గతంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు అన్ని అనుమతులతో మొరం వాడుతుంటే గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ నాయకులు నేడు అదే మొరం అక్రమంగా అమ్ముకుంటూ ఒక మాఫియాగా మారి ట్రిప్పుకు ఇంత వసూళ్లు చేస్తున్నారు. పేదవాడు ఇంటికి కావాలంటే సవాలక్ష అనుమతులు అడిగే అధికారులు ఈ మాఫియాకు కొమ్ముకాస్తున్నారు.గ్రామాల అభివృద్ధికోసం అప్పోసొప్పోచేసి పనులు చేస్తే 18 నెలలుగా వారికీ బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఈ ప్రభుత్వానికి వారి ఉసురు తాకుతుంది. బడా కాంట్రాక్టర్లకు పర్శంటేజీలు తీసుకొని వేలకోట్ల బిల్లులు మంజూరుచేస్తూ గ్రామాల అభివృద్ధికోసం పనిచేసిన వారికి ఎందుకివ్వరు. వారి కుటుంబంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. వారి కుటుంబంలో ఎవరికైనా ఏమైనా జరిగితే అందుకు పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదే. వెంటనే సర్పంచుల బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి మోసాలను ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థలు ఆ పార్టీకి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మోసపూరిత ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకంపోయింది. మల్లి వీళ్ళ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమని అన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి. కార్యకర్తలు ఎవరి బెదిరింపులకు, కేసులకు భయపడాల్సిన పనిలేదు మీకు అండగా నేనుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు బుక్కులు పంపిణీ



**సుల్తానాబాద్ జులై 18(ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోటు బుక్కులతో పాటు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లయన్ వలస నీలయ్య సహకారంతో ఐదు వేల రూపాయల విలువగల నోటు బుక్కులనుఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు పట్టుదల, క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పే నాణ్యమైన విద్యను నేర్చుకుని, పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా, తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ సమాజంతో పాటు దేశం గర్వించే గొప్ప పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించినందుకు సంతోషిస్తూ..లయన్స్ క్లబ్ ద్వారా సమాజానికి అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడుతూ.. కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షులు పూసాల సాంబమూర్తి, కార్యదర్శి ఎరబెల్లి సుధీర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యాపకులు సతీష్, స్వర్ణలత, సారయ్యలతో పాటు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.